క్లుప్తంగా

ఎస్వీఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



మరికల్: మండలంలోని వెంకటాపూర్‌లో ఎస్వీఎస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ కళావతమ్మ ప్రారంభించి మాట్లాడారు.. వానాకాల సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న సందర్భంగా గ్రామస్తులకు వివిధరకాల వ్యాధులపై చికిత్సలు చేయించడం కోసమే ఉచితవైద్యశిబిరం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. వైద్యనిపుణులు గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరకుమార్, విజయ్‌కుమార్‌రెడ్డి, సాయిరెడ్డి, మల్లేష్, యుగేంధర్‌రెడ్డి, శివరాములు పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాల పంపిణీ



మరికల్: మండలంలోని ఎలిగండ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యువమోర్చ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్‌రెడ్డి నోట్‌పుస్తకాలు పంపిణీ చశారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేసి మాట్లాడారు.. దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో పేదవిద్యార్థుల కోసం మరిన్ని సేలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో రెండో ఎస్ఐ కృష్ణయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, శ్రీరామ్, నరేష్‌గౌడ్, వేణు, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈగా భానోదయ్



కోస్గి: గుండుమాల్ మండల విద్యుత్ శాఖ ఏఈగా భానోదయ్ ఏఈగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు విద్యుత్‌సబ్‌స్టేషన్‌లో నూతన ఏఈని ఎంపీపీ మధుకర్‌రావు, డీఈ సుధారాణీతోపాటు విద్యుత్‌సిబ్బంది సన్మానించారు. మండల పరిధిలో విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్‌సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఏఈ తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ సిబ్బంది అరుణ్‌కుమార్, బాలకృష్ణ, రామ్, నర్సింహులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ



ధన్వాడ: మండలంలోని యంనోనిపల్లిలో మంగళవారం సర్పంచ్ భారతి పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజచేసి పనులను ప్రారంభించారు. ఎంపీడీఓ సద్గుణ, ఏఈ ప్రవీణ్, కార్యదర్శి మౌనిక, గ్రామపెద్దలు గౌని శ్రీనివాస్, రాములు, నర్సింహులు, హన్మంతు, సిద్దప్ప, మల్లేష్ ఉన్నారు.

నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడి ఎన్నిక

ఊట్కూరు: నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడిగా తారాకృష్ణను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, ఉపాధ్యక్షుడు నిడుగుర్తి బలరాం, కో–శాధికారి పవన్‌కుమార్, కార్యదర్శులుగా గురుప్రసాద్, బి రవి, సంయుక్త కార్యదర్శిగా సిద్ధూ, బాలును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అశ్విని అశోక్ మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనకబడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని కోరారు.

రోగులకు పండ్లు, పాలు పంపిణీ

ఊట్కూరు: మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి తనయుడు కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా డీసీసీబీ చైర్మన్‌గా నియోజకవర్గానికి ఎనలేని సేవలందించారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొక్కు శంకర్, బలరాం, అశోక్, నారాయణ, అజీమ్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నారాయణ, కట్టవెంకటేష్, నరేందర్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువులెలా సాగుతాయి..?

- ఇష్టానుసారంగా ఉపాధ్యాయులను బదిలీ చేస్తారా?
- గ్రామాల్లో అభివృద్ధి పనులకు అడ్వాన్స్ చెల్లించాలి
- మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం



సమావేశంలో నీటి సమస్యను ఏఈకి వివరిస్తున్న పంచాయతీ కార్యదర్శి

మద్దూరు: గ్రామాల్లో చేసే అభివృద్ధి పనులకు ముందస్తు అధికారులు అడ్వాన్స్ డబ్బులు చెల్లించాలని, పనులు జరిగినట్లుగా బిల్లులు చేయాలని మండల సర్వసభ్య సమావేశం తీర్మానించింది. మంగళవారం ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షత మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం వాడివేడిగా కొనసాగింది. విద్యాశాఖలో ఉపాధ్యాయుల బదిలీలు చేయడంతో గ్రామాల్లో ఉన్న పాఠశాలలు మూతపడే పరిస్థితి వచ్చిందని కొమ్మూరు సర్పంచ్ కృష్ణయ్య ఎంఈఓ దృష్టికి తీసుకొచ్చారు. వీరి బదిలీల కారణంగా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపడానికి తల్లిదండ్రులు మందుకు రావడం లేదన్నారు. దీనిపై ఖాజీపూర్ సర్పంచ్ వీరారెడ్డి తమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలిని సమాచారం ఇవ్వకుండా ఎలా బదిలీ చేస్తారని ఎంఈఓ గోపాల్‌నాయక్‌ను నిలదీశారు. ఈ బదిలీలపై తనకు సమాచారం లేదని ఎంఈఓ బదులిచ్చారు. పీఆర్ ఏఈ ఆంజనేయరెడ్డి పంచాయతీ భవన నిర్మాణాలు గురించి సభలో మాట్లాడుతుండగా మద్దూరు సర్పంచ్ అరుణ లేచి తమ పంచాయతీ భవన నిర్మాణ పనులు పెండింగ్ అని ఎందుకు చూయిస్తున్నారని ప్రశ్నించారు. మీ తప్పుడు సమాచారంతో జిల్లా అధికారులు పంచాయతీ భవనం నిర్మాణానికి అనుమతించడం లేదని ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోని సభలోని సభ్యులు చేసిన పనులకు బిల్లులు లేవని మళ్లీ పనులు చేయమంటున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. మహిళ సంఘాలకు ఇచ్చే రుణాల్లో అ డబ్బులు ఎక్కడి వెళ్తున్నాయని కొమ్మురు సర్పంచ్ లక్ష్మి ఏపీఓ నారాయణను ప్రశ్నించగా దానికి సంబంధించిన సమగ్ర నివేదికను వచ్చే సభలో ప్రవేశ పెడుతానని తెలిపారు. దుప్పట్‌గట్ వద్ద ఉన్న సంప్‌కు విద్యుత్ సమస్య కారణంగా భూనీడ్‌తో పాటు మరో 8గ్రామాలకు తాగునీరు సరఫరా జరుగుతుంది. ఈ విషయాన్ని గతనాలుగేళ్లుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదని సర్పంచ్ వెంకటేష్ తెలిపారు. విద్యుత్ ఏఈ మహేష్ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఖాజీపూర్‌లో ట్యాంక్‌ల నీరు చేరినా 3మోటర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని సర్పంచ్ వీరారెడ్డి ఏఈ దృష్టి పంచాయతీ కార్యదర్శి ద్వారా చెప్పించారు. ట్యాంక్‌ను పరిశీలించి నీరు వచ్చే విధంగా చుస్తానని హామీ ఇచ్చారు.

పనిచేయని వారికి మెమోలు జారీ..

గతకొన్ని రోజులు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మద్దూరు, కోస్గి, దారమగిడ్డ మండలాల అంగన్‌వాడీ ధర్నా చేపట్టడంపై సీడీపీఓ సభలో సభ్యులకు వివరించారు. మండలాల పరిధిలో పనిచేయని అంగన్‌వాడీలకు వారిపై సమగ్ర విచారణ జరిపి 5మందిని తొలగించామన్నారు. పనిచేయని 30మందికి మెమోలు జారీచేశామన్నారు. అంగన్‌వాడీల పనితీరు మెరుగు పర్చడానికి ప్రయత్నం చేస్తామని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, వైస్ఎంపీపీ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ శశికళ, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నాణ్యమైన సరుకులు అందించాలి



టెండర్‌దారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్

నారాయణపేట: పాఠశాలలకు నాణ్యమైన సరుకులు అందించాని టెండర్‌దారులకు అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో కేజీబీవీ, ఇతర పాఠశాలల్లో కిరాణా సరుకులకు సంబంధించిన తుది టెండర్లను అడిషనల్ కలెక్టర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని 11 కేజీబీవీలు, 2మోడల్ స్కూళ్ల హాస్టళ్లకు ప్రొవిజన్, వెజిటెబుల్స్, ఫ్రూట్స్, కోడి గుడ్లు, చికెన్, మటన్ సరఫరా చేసేందుకు అత్యల్ప ధర ప్రకారం టెండర్ వేసిన వారికి కేటాయించనున్నామని తెలిపారు. ఈ టెండర్లలో ప్రొవిజన్స్‌కు 25మంది, చికెన్, మటన్, గుడ్లకు 50మంది, కూరగాయలకు 31 మంది, పండ్లకు 23మంది పోటీలో ఉన్నారు. టెండర్ దక్కిన వారు ఆగస్టు ఒకటో తేదీ నుంచి సప్లయ్ చేయడం ప్రారంభిస్తారని తెలిపారు. అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఓటుబ్యాంకుగా వాడుకుంటున్నారు



ధర్నాపోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కోస్గి: రాజకీయ పార్టీలు యాదవులను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆ మేరకు ఆయన మాటట్లాడుతూ.. రాష్ట్రంలో 25 శాతం జనాభా కురుమయాదవులు ఉన్నప్పటికి రాజకీయంగా తగిన ప్రాధాన్యత లేదన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా పద్దతిలో కురుమ యాదవులకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కెటాయించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో వచ్చే నెల 8న నిర్వహించే ధర్నాకు 33జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కురుమ యాదవులు హాజరై ధర్నాను విజయవంతం చేయాలన్నారు. సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు వంశీ మోహన్, జిల్లా గౌరవ అధ్యక్షుడు పీరంపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నర్సింహులు, డైరెక్టర్ అల్లాపురం నర్సింహులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, మన్నె బస్వరాజ్, రమేష్, వెంకటయ్య, మోహన్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



దీక్షలో పాల్గొన్న మత్స్య సహకార సంఘం సభ్యులు

నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండలో 77వరోజు నిరసన దీక్షలు కొనసాగాయి. మంగళవారం మత్స్యసహకార సంఘం సభ్యులు దీక్షలో కూర్చోగా సాధన సమితి నాయకులు వారికి దండలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కొంగరి రాములు మాట్లాడుతూ.. అన్ని అర్హతలు ఉన్న తమ గ్రామాన్ని మండలం చేయాలని ప్రతిపాదనలు పంపినా తెలంగాణ ప్రభుత్వం తిరస్కరించిందని విమర్శించారు. ఇటీవల వరుసగా ఎన్నో అనవరమైన గ్రామాలను మండలాలుగా చేసిన కేసీఆర్ కోటకొండకు సైతం అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, బాలప్ప, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ



నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న జీహెచ్ఎం

కోస్గి: ప్రైవేట్‌తో పోల్చుకుంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ముశ్రీఫా జెడ్పీ ఉన్నతపాఠశాల జీహెచ్ఎం రాములు అన్నారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు ఉచితంగా నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎం మాట్లాడుతూ.. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందజేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. పుల్లప్ప, ఉపేందర్, బాలకృష్ణ, మల్లేశం, మాదవరెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బసన్నగౌడకు నివాళి

మాగనూర్: మండల పరిధిలోని కోల్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్న బసన్నగౌడ సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి మంగళవారం ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా చెన్న బసన్నగౌడ మృతిచెందిన విషయం తెలుకున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కోల్పూర్‌కుచేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఆనంద్‌గౌడ్, రాములు, జగన్, నర్సింహులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలకు అవగాహన

మక్తల్: ఒమిని ఆస్పత్రిలో సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఆర్ఎంపీలకు అవగాహన నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు సిద్రామేశ్వర్ మాట్లాడుతూ.. తమ వద్దకు వచ్చిన రోగులకు ప్రథమచికిత్స మాత్రమేచేసి రోగి పరిస్థితినిబట్టి మెరుగైన వైద్యంకోసం నిపుణులైన వైద్యుల వద్దకు రెఫర్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఓమిని జీఎం విశ్వనాథ్, చక్రధర్, సూర్యప్రకాష్, శివరామరాజు, ఆశప్ప, శంకర్, కృష్ణయ్య, లక్ష్మిపతి పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

నారాయణపేట రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల 20వరోజు సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా మంగళవారం దీక్షలకు ఐఎఫ్‌టీయూ నాయకులు నర్సింహులు మద్దతు తెలిపి మాట్లాడుతూ.. ప్రభుత్వం జీఓ 60 ప్రకారం కార్మికుల వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మక్తల్: మున్సిపాలిటీ పరిధిలో చందాపూర్‌లో ఆరో వార్డు సమస్యలను పరిష్కరించాలని జిల్లా శివసేన అధ్యక్షుడు వెంకటేష్ మున్సిపల్ కమిషనర్ బాల్‌రాంనాయక్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. చందాపూర్‌లో రోడ్లు, మురుగు కాల్వలు, పారిశుధ్య పనులను వెంటనే చేపట్టాలని కోరారు. వెంకటేష్, ఆంజనేయులుగౌడ్, ఆనంద్‌గౌడ్, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోస్గి: మున్సిపల్ పరిధిలోని పోలింగ్ బూత్‌లను మంగళవారం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పరిశీలించారు. ఈ మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో తహసీల్దార్ మమత, మున్సిపల్ కమిషనర్ శశిధర్‌తో కలిసి పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్ ఓటర్ల జాబితా, నూతన ఓటర్ల నమోదుకు సంబందించిన అంశాలపై ఫిర్యాదు చేశారు. అధికారులు ఇంటింటికీ తిరగకుండానే ఇష్టారీతిగా ఓటర్ల జాబితాను తయారు చేయడంతో ఓటర్ల జాబితాలో పలు అవకతవకలు చోటు చేసుకున్నాయని ఫిర్యాదు చేశారు. అధికారులు అవగాహన కల్పించకపోవడంతో కొత్తగా ఓటర్లు నమోదు చేసుకోవడం లేదన్నారు. ఓటర్ల జాబితాకు సంబందించి క్షేత్రస్థాయిలో పర్యటించి అవకతవకలకు తావు లేకుండా సరైన జాబితాను తయారు చేసేలా అధికారులకు సూచనలు చేయాలని కోరారు. అనంతరం ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు, ఇతర అంశాలపై తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఆర్ఐ సుభాష్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శంకర్‌నాయక్‌తోపాటు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



హాస్టల్ పరిసరాలను పరిశీలిస్తున్న బీసీ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి

మద్దూరు: వసతిగృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వర్షాల కారణంగా హాస్టల్‌లో నిలిచిన నీటిని పరిశీలించి ఎంపీడీఓ శశికళకు ఫోన్‌చేసి నీరు నిల్వ ఉండకుండా మొరం వేయించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడారు. వర్షాల దృష్ట్యా సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో వార్డెన్ మంజుల, వర్కర్లు ఉన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నారాయణపేట టౌన్: మోటర్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి నర్సింహ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో రవాణా రంగం, లారీ, బస్సు, ఆటో, ట్రాలీ వివిధ వాహనాలు ప్రజా రవాణా చేస్తున్నాయని, రవాణా లేకుంటే దేశం స్తంభించిపోతుందన్నారు. సమ్యసలు పరిష్కరించాలని హైదరాబాద్‌లో వచ్చేనెల 4న ఇందిరపార్కు వద్ద పోరుగర్జన ఉంటుందన్నారు. వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. మాణిక్యప్ప, రాజు, సాధిక్, సలీం పాల్గొన్నారు.

బహిరంగసభను విజయవంతం చేద్దాం



నిధి సేకరిస్తున్న ఏబీవీపీ నాయకులు

నారాయణపేట రూరల్: విద్యారంగ సమస్యల సాధనకు ఆగస్టు 1న ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగసభకు జిల్లానుంచి విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ నరేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని వ్యాపార సంస్థలకు వెళ్లి నిధిసేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫీజురియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పుల బకాయిలు చెల్లించడంలేదని వాపోయారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసి కార్పొరేట్‌ను ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో చరణ్‌రెడ్డి, ఇంతియాజ్, వెంకటరమణ, ఆకాష్, వివేకానందరెడ్డి, వెంకటేష్, శివ, వరుణ్, శంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు మానుకోవాలి



మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్‌పర్సన్ సురేఖ

మరికల్: కోయిల్‌సాగర్ లింక్ కెనాల్‌తో తమ ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధంలేదని జెడ్పీవైస్‌చైర్ పర్సన్ చైర్మన్‌సురేఖ, మండల అధ్యక్షుడు తిరుపతయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు.. కాంగ్రెస్ నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి చేసిన ఆరోపణాలను పూర్తిగా ఖండిస్తున్నామని, ఎమ్మెల్యేపై ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తే ఊరుకోమన్నారు. రైతుల విలువైన భూములను కోయిల్‌సాగర్ కాల్వలకు ఇచ్చే ప్రసక్తేలేదన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కారదర్శి కృష్టారెడ్డి, గోవర్ధన్, రామస్వామి, లక్ష్మయ్య, బసంత్, రవి, గోపాల్, పుల్లయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

షీటీమ్స్‌పై అవగాహన ఉండాలి



ఆనంద నిలయం విద్యార్థులతో షీటీమ్ బృందం

నారాయణపేట రూరల్: మహిళలు అత్యవసర సమయంలో తమ రక్షణకు షీ టీమ్స్ ఉంటాయనే విషయంపై అవగాహన కల్గిఉండాలని షీ–టీమ్ బృందం సభ్యులు అన్నారు. మంగళవారం సోషల్‌వెల్ఫేర్ స్కూల్, ఆనంద నిలయం విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు, బాలికలతో ఎవరైనా ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 8712670398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలను అరికట్టడానికి సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలని, అమ్మాయిలకు గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలిసి ఉండాలన్నారు. కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్‌లో ఉద్యోగఅవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్, టీచర్లు, షీటీమ్ సభ్యులు పాల్గొన్నారు.

సీడీపీఓపై చర్యలు తీసుకోవాలి

మద్దూరు: ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలను వేధింపులకు గురిచేస్తున్న సీడీపీఓ రోజాపై చర్యలు తీసుకోవాలని మద్దూరు, కోస్గి, దారమగిద్ద మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు స్థానిక అతిథి గృహం వద్ద మంగళవారం రిలే దీక్షలు చేపట్టారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో నాయకులు మాట్లాడుతూ.. ప్రాజెక్టు పరిధిలో 5మంది అంగన్‌వాడీలను విధులనుంచి తొలగించడమే కాకుండా ప్రాజెక్టు పరిధిలోని చాలా మంది అంగన్‌వాడీలకు మెమోలు జారీచేసి వేధింపులకు గురిచేస్తుందన్నారు. సీడీపీఓను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆశప్ప, శశికళ, పుష్ప, భాగ్యమ్మ, సుజాత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న తపస్ నాయకులు

నారాయణపేట రూరల్: ఉద్యమం ద్వారానే ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుకుందామని తపస్ రాష్ట్ర నాయకులు గుంపు బాలరాజు, జిల్లా కో–షాధికారి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అనంతరం ఉద్యమ జాగరణ కరపత్రాలను అందించి వారు మాట్లాడారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా 31న ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం, ఆగస్టు 5 జిల్లా కేంద్రంలో ధర్నా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. విశ్వనాథ్‌రెడ్డి, శంకర్‌నాయక్, కుర్మయ్య, గుర్నాథ్‌రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, ఆంజనేయులు, తిరుపతినాయక్, వెంకట్రాములు, కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, ప్రభాకర్, సురేష్ పాల్గొన్నారు.

మద్దూరు: ఎన్నోఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘం మండల శాఖ నాయకులు మల్లేష్, రఘు, మల్లికార్జున్, నర్సప్ప, విజయరెడ్డి తదితరులు మంగళవారం తహసీల్దార్ జయరాములుకు వినతిపత్రం అందజేశారు.

కోస్గి: గత ఏడాదికి ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తపస్ గుండుమాల్ మండల అధ్యక్షుడు రవీందర్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం గుండుమాల్ మండల కేంద్రంలో నిరసన తెలిపి తహసీల్దార్ పాండుకు వినతి పత్రం అందజేశారు. అనంతయ్య, మనోహర్, నరేష్, నారాయణ, వెంకట్రామ్‌రెడ్డి, అలేఖ్య పాల్గొన్నారు.

మక్తల్: ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని తపస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ తిరుపతయ్యకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 29న హైదరాబాద్‌లో చేపట్టనున్న నిరసన దీక్షను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు తెలిపారు. నర్సింహ, రవీందర్, నాగర్జున, ప్రహ్లాద్, రాకేష్, దత్తురావ్, నర్సింహులు, ఆంజనేయులు, సునీల్, నరేష్ పాల్గొన్నారు.

కోస్గి: ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తపస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంకోసం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో భాగంగా మంగళవారం స్థానిక తహసీల్దార్ మమతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. పరంధాములు, రామకృష్ణారెడ్డి, చంద్రమౌళి, యాదగిరి, కాంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం పట్టణంలో ఎంఆర్‌సీ భవనం వద్ద పోస్టర్‌ను విడుదల చేశారు. జిల్లా అధ్యక్షురాలు హైమవతి, డి.శ్రీశైలం, కుర్మయ్య, డెవిన్, సాయిబాబా, జగదీష్, భవ్యశ్రీ, అరుణ, వెంకటస్వామి, రవీందర్, అనిల్‌గౌడ్, పాల్గొన్నారు.

మాగనూర్: పీఆర్‌సీ అందించాలని ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి, కార్యదర్శులు నర్సింహ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ మండలంలోని ఇంచార్జి తహసీల్దార్ అమీర్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. నర్సింహులు, రామ్మోహన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.